క్లుప్తంగా

అప్పన్న సన్నిధిలో కేంద్ర పశుసంవర్ధక శాఖ కమిషనర్



అప్పన్న సన్నిధిలో కేంద్ర పశుసంవర్ధక శాఖ కమిషనర్ అభిజిత్ మిత్ర

సింహాచలం: శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామిని బుధవారం కేంద్ర పశుసంవర్ధక శాఖ కమిషనర్ అభిజిత్ మిత్ర (ఐఏఎస్) దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అంతరాలయంలో ఆయన పేరిట అర్చకులు స్వామికి పూజలు చూసి వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ఏఈవో భ్రమరాంబ స్వామివారి ప్రసాదం అందజేశారు. ఆయన వెంట అడిషినల్ డైరెక్టర్ డాక్టర్ వై.సింహాచలం, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి.రామకృష్ణ, డాక్టర్ గణేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాస్



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాస్

సింహాచలం: ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రాఫిక్ ఏడీసీపీ జి.శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. పినగాడి వెల్ఫేర్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని డ్రైవ్ చేయవద్దని సూచించారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం మంచిది కాదన్నారు. సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ రాజీవ్ కుమార్, పెందుర్తి ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సబ్బవరం: సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సీతాలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొలిటికల్ సైన్స్(రాజనీతి శాస్త్రం),ఎకనామిక్స్(అర్థశాస్త్రం) సబ్జెక్టులను ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి సంబంధిత సబ్జెక్టుల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు.అదేవిధంగా నెట్/స్లెట్ కలిగి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలియజేసారు.అర్హులైన,ఆసక్తి కలిగిన అభ్యర్థులు వారి విద్యార్హత,బోధన అనుభవంతో పాటు సంబంధిత ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు జెరాక్స్ సెట్‌తో డెమో తరగతులు నిర్వహించడానికి సిద్ధపడి ఈ నెల 30వ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరు కావాలని పేర్కొన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.P.44/2023

Between :
Sri Behara Satyanarayana, S/o. Late. B.Chandra Sekhara Rao, Hindu, aged about 52 years, R/at. MIG-2B, D.No.2-147, Opp. M.S.Ramayya Building, Sujatha Nagar, Pendurthy, Visakhapatnam-531173. ...Petitioner

And

Sri Jami Nageswara Rao and 23 others ...Respondents

PUBLIC NOTICE

The general public are hereby informed that the above petitioner filed the above I.P.No.44/2023 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court at Visakhapatnam to declare him as an insolvent and the matter stands posted to **16-10-2023** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **16-10-2023** either in person or through an Advocate at **10:30 A.M.**

(By the Order of the Hon'ble II Additional Senior Civil Judge Court at Visakhapatnam)

P.T. MADHAV
D. LAKSHMI SUDHA
Advocates Visakhapatnam-18
Cell: 9848257381

ఉత్కంఠభరితంగా టెన్నికాయిట్ పోటీలు

- 300 మంది క్రీడాకారుల హాజరు
- అండర్ 14, 17 విభాగాల్లో ఎంపికలు



పోటా పోటీగా తలపడుతున్న క్రీడాకారులు

పరవాడ/అగనంపూడి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) విశాఖ ఉమ్మడి జిల్లా స్థాయి టెన్నికాయిట్ పోటీలు, ఎంపికలు పరవాడ మండలం పెదముషిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చేపట్టారు. ఈ పోటీల్లో 15 నియోజక వర్గాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 14, 17 (బాలురు, బాలికలు) విభాగాల్లో పోటీలు నిర్వహించి ఎంపికలు చేపట్టారు. పోటీలను ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు (పీఏస్‌రాజు) ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తుందన్నారు. అందుకు తగ్గట్టుగా క్రీడలకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. రాష్ట్ర జట్టులో తలపడనున్న జట్లను కూడా ఎంపిక చేశారు. వీరికి క్రీడా దుస్తులకు గ్రామ సర్పంచ్ నాగమణి, ఆమె కుమారుడు కబడ్డీ అప్పారావు రూ.10 వేల నగదు అందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు దివాకర్, గొంతిన సాయి శైలజ, పాఠశాల హెచ్ఎం కె.కృష్ణ, గ్రామ సర్పంచ్ పల్లా నాగమణి, కబడ్డీ అప్పారావు, అనకాపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎం.వి.నాగేశ్వరరావు,



టెన్నికాయిట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటపద్మలక్ష్మి, జెడ్పీటీసీ పీఎస్‌రాజు

పాఠశాల పీడీ ఎన్.వి.రమణ, వైఎస్ ఎంపీపీ బూస అప్పలరాజు, పీఏసీఎస్ చైర్మన్ బురద రాజు తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏడీ రవిబాబు పాల్గొని బహుమతులు అందించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ పెద్దినాయుడు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కె.ఎం.నాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ దాలిబోయిన పైడిరాజు, సభ్యులు కె.సత్యనారాయణ, వై.బుజ్జి పాల్గొన్నారు.



ఎంపికైన జట్లతో అతిథులు

ఘనంగా పవిత్ర విసర్జన



మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: సింహగిరిపై నిర్వహిస్తున్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా నాలుగోరోజు బుధవారం రాత్రి మహాపూర్ణాహుతిని ఘనంగా నిర్వహించారు. అలాగే పవిత్ర విసర్జనను వైభవంగా చేశారు. విశేషంగా హారతులు అందజేశారు. స్థానాచార్యులు టీపీ రాజగోపాల్, పురోహిత అలంకారి కరి సీతారామాచార్యులు కార్యక్రమాలను నిర్వహించారు.

29 నుంచి యోగా తరగతులు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా కేంద్రంలో ఈ నెల 29 నుంచి సాధారణ యోగా, థెరపటిక్ యోగా, మెడ, వెన్ను నొప్పి నివారణకు ప్రత్యేక శిబిరాలు ప్రారంభిస్తున్నట్లు కేంద్రం గౌరవ సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు.భానుకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు, ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు తరగతులు జరుపుతామన్నారు. ఆసక్తి కలిగినవారు 9398019922, 9494401919, 8374351324లో సంప్రదించాలని సూచించారు.

విజ్ఞాన నేస్తాలు పుస్తకాలు



డాక్టర్ పద్మశ్రీని సత్కరిస్తున్న అధ్యాపకులు

మల్కాపురం: మంచి పుస్తకం మంచి మిత్రుడు లాంటిది.. మంచి మిత్రుడికి దూరం అయితే ఎంత బాధపడతామో.. మంచి పుస్తకాన్ని చదవకపోయినా అంతే బాధపడాల్సి వస్తుందని ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ గ్రంథాలయం మేనేజర్ డాక్టర్ పద్మశ్రీ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో బుధవారం విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞాన నేస్తాలన్నారు. వీటిని చదవడం వల్ల ప్రపంచంపై అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. మంచి పుస్తకాలు మంచి ఆలోచనలను రేకెత్తిస్తాయన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు పద్మశ్రీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయాదేవి, కళాశాల గ్రంథాలయాధికారి శిరీష తదితరులు పాల్గొన్నారు.

త్రోబాల్ ఎంపికలు వాయిదా

అగనంపూడి: ఈనెల 30న నిర్వహించాల్సిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి అండర్-17 బాలురు, బాలికల విభాగం త్రోబాల్ పోటీలు, ఎంపికలు వాయిదా వేసినట్లు ఎస్‌జీఎఫ్ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఎం.వి.నాగేశ్వరరావు తెలిపారు. 30వ తేదీన స్పోర్ట్స్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించేందుకు విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో త్రోబాల్ ఎంపికలు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

పర్యాటక రంగంలో ఉద్యోగావకాశాలు ఎక్కువ



విజేతలకు బహుమతులు అందిస్తున్న టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈడీ ఫణికుమార్

ఆరిలోవ: పర్యాటక రంగంలో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫణికుమార్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ప్రభుత్వ ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇక్కడ వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు రెండు రోజుల పాటు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ, డిబేట్, డ్రాయింగ్ తదితర పోటీలు ఇటీవల నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం విజేతలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫణికుమార్ బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో శిక్షణ పొందాలన్నారు. భవిష్యత్‌లో టూరిజం శాఖకు మంచి ప్రాధాన్యత లభించనుందన్నారు. ఇప్పటికే పర్యాటకం అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ ఏడాది జరగనున్న వైజాగ్ ఉత్సవాలలో ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ నుంచి స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఇందు కోసం ఇన్‌స్టిట్యూట్ అధికారులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ కె.వెంకటరమణ, అధ్యాపకులు ఆర్.రవి, పార్థసారథి, సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణ చేయాలి



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ కార్యకర్తలు

పరవాడ: ఫార్మాసిటీలో కోరి ఆర్గానిక్స్ పరిశ్రమలో మంగళవారం జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఫార్మాసిటీలో సీఐటీయూ కార్యకర్తలు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన రాజారావు కుటుంబానికి నష్టపరిహారంగా రూ.కోటి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫార్మా పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలపై ఆడిట్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు జి.అప్పలరాజు, రమణ, చిట్టిబాబు, మునిలినాయుడు, శేషు పాల్గొన్నారు.

36 రకాలు.. 5 వేల మొక్కలు

ఉత్సాహంగా ఉక్కు వన మహోత్సవం



మొక్కలు నాటుతున్న ఉక్కు అధికారులు, 'సత్యసాయి' ప్రతినిధులు

అగనంపూడి: జాతీయ రహదారి అగనంపూడి సమీపంలో స్టీల్‌ప్లాంట్ అభివృద్ధి చేసిన మూడు ఎకరాల స్థలంలో మొక్కలు నాటారు. సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు, సేవకులు, ఉక్కు అధికారులు పాల్గొని సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని పండగలా చేపట్టారు. ఉక్కు అధికారులు జి.సుబ్రహ్మణ్యం, సత్యసాయి సేవా సమితి విశాఖ జిల్లా అధ్యక్షుడు టీఆర్ఎస్ఎన్ నాయుడు ఆధ్వర్యంలో 36 రకాలకు చెందిన 5వేల మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉక్కు ఆగ్రో ఫారెస్ట్ డీజీఎం వీఎల్‌పీలాల్, సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కన్వీనర్ అమ్మాజీ, ప్రతినిధులు రామకృష్ణ, బాబూరావు, గజేంద్రరావు, హనుమతురావు, ఉదయ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు మరింత బలోపేతం



కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న సీడీఎంఏ కోటేశ్వరరావు

విశాఖ విద్య: అంగన్‌వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీడీఎంఏ పి.కోటేశ్వరరావు అన్నారు. బుధవారం విశాఖ నగర పర్యటనకు వచ్చిన ఆయన 52వ వార్డు పరిధిలోని అంబేద్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఎంతమంది ఉన్నారనేది కేంద్రం కార్యకర్తను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం నుంచి పౌష్టికాహారం ఎలా అందుతుందని గర్భిణులను అడిగి తెలుసుకున్నారు. మాతా-శిశు సంరక్షణ కోసమని అందిస్తున్న పౌష్టికాహారంపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో జోన్-5 మున్సిపల్ కమిషనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఇంటర్ స్టీల్ వాలీబాల్ పోటీలు



రూర్కెలాతో పోటీలో గెలుపొందిన స్టీల్‌ప్లాంట్ వాలీబాల్ జట్టు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లో ఇంటర్ స్టీల్ వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. స్టీల్‌ప్లాంట్ స్పోర్ట్స్ బోర్డు (ఎస్‌పీఎస్‌బీ) ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఉక్కు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన నాలుగు రోజుల పోటీల్లో భాగంగా బుధవారం 15 పోటీలు జరిగాయి. పోటీల్లో భాగంగా స్టీల్‌ప్లాంట్ జట్టు రూర్కెలా జట్టుపై 25-13, 25-14 స్కోరుతో గెలుపొందింది. బర్న్‌పూర్ జట్టు దుర్గాపూర్ జట్టుపై 25 -16, 23 - 25, 25 - 22 స్కోరుతో విజయకేతనం ఎగరవేసింది. టిస్కో జట్టు భిలాయ్ జట్టుపై 19-25, 25-19, 25-20 స్కోరుతో గెలిచింది. భిలాయ్ జట్టు రూర్కెలా జట్టుపై 20-25, 25-10, 25-22 స్కోరుతో గెలుపొందింది. స్టీల్‌ప్లాంట్ జట్టు బొకారో జట్టుపై 25-19, 25-23 స్కోరుతో విజయకేతనం ఎగరవేసింది. స్పోర్ట్స్ విభాగాధిపతి అమిత్ ఘడాయ్ పర్యవేక్షణలో విభాగం అధికారులు పలువురు పాల్గొన్నారు.

తల్లి మృతదేహం పిల్లలకు అప్పగింత

అల్లిపురం : కన్నతల్లి బ్రతికుండగా పట్టించుకోని పిల్లలు ఆమెను రోడ్డు మీద వదిలేశారు. ఏయూటీడీ జీవీఎంసీ నిరాశ్రయ వసతి గృహం ప్రతినిధులు ఆ అనాధ మహిళకు ఆశ్రయం కల్పించారు. అప్పటి నుంచి ఆమెకు చికిత్స అందజేస్తున్నారు. ఆమె బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో మరణించింది. దీంతో ఏయూటీడీ టీఎస్ఆర్ కాంప్లెక్స్ మేనేజర్ జ్యోతిర్మయి ఆమె కుమార్తెకు సమాచారం అందించారు. దీంతో ఆమె కుమార్తె మంగవేణి, కుమారుడు ఈశ్వరరావు నిరాశ్రయ వసతి గృహానికి చేరుకున్నారు. వారికి వారి తల్లి మృతదేహాన్ని అప్పగించారు.

మర్యాద పూర్వక కలయిక



సింహాచలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణంలో బుధవారం ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు.అసెంబ్లీ పిటిషన్ కమిటీ సభ్యుడిగా నియమించినందుకు జగమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పెందుర్తి నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై సీఎం పలు సూచనలు, సలహాలను ఎమ్మెల్యేకు ఇచ్చారు.

సీఎం వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అదీప్‌రాజ్

పకడ్బందీగా జగనన్న ఆరోగ్య సురక్ష

కార్పొరేటర్ ముమ్మన దేముడు



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు

సింహాచలం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మనదేముడు అన్నారు. చీమలాపల్లిలోని 500 సచివాలయంలో బుధవారం 499, 500, 501 సచివాలయాల పరిధిలోని వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ కార్పొరేటర్ ముమ్మన దేముడు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి నాణ్యమైన ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ప్రతీ కుటుంబానికి ఏడు రకాల వైద్య పరీక్షలు చేస్తారన్నారు. అవసరమైతే పెద్ద ఆస్పత్రులకు పంపించి ఉచితంగా వైద్య సేవలు,మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. సచివాలయ కన్వీనర్లు,హెల్త్ సెక్రటరీలు,ఆశ వర్కర్లు,వలంటీర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌వో శివ, జోన్ -8 జేసీఎస్ ఇన్‌చార్జి మనలత జోబ్ దాస్ (చిన్ని),499, 500, 501 సచివాలయ కన్వీనర్లు రాపర్తి మాధవ రావు,కంచిబోయిన సంతోష్, చిప్పల నాగదీప, అంగటి సూరిబాబు,బొడ్డు దేముడు బాబు,గంట్ల లక్ష్మి,కాళ్ల సురేష్, మార్కెటింగ్ డైరెక్టర్ అయిత ఎర్రయ్య,దువ్వ అప్పారావు,ఐటిఐ ప్రిన్సిపాల్ ఎం. ఈశ్వరరావు, సచివాలయ అడ్మిన్లు సౌజన్య,దివ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రామిక్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశాలు



మాట్లాడుతున్న జనరల్ సెక్రటరీ సాహు

తాటిచెట్లపాలెం: తాటిచెట్లపాలెంలోని ఆశీర్వాద్ కల్యాణ మండపంలో మంగళవారం ప్రారంభమైన ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ ద్వి వార్షిక సర్వసభ్య సమావేశాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పలు తీర్మానాలు చేశారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆర్‌సీ సాహు మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో 8 వేల నుంచి 9 వేల మంది ఉద్యోగుల కొరత ఉందని, వెంటనే వీటిని భర్తీ చేయాలన్నారు. రైల్వే జోన్ పరిధిలో శిథిలావస్థలో ఉన్న సిబ్బంది క్వార్టర్స్‌ను వెంటనే తొలగించి కొత్తవి నిర్మించాలని తీర్మానించారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రైల్వే మెన్స్ సహకారంతో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ నిరంతరం ఉద్యోగుల సంక్షేమం, అభ్యున్నతి కోసం పోరాడుతోందని తెలిపారు. అనంతరం రాబోయే రెండేళ్లకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జె.సంపత్‌కుమార్, డివిజనల్ కో ఆర్డినేటర్ టి.వి.మౌళీశ్వరరావు, శ్రామిక్ కాంగ్రెస్ పరిధిలోని ఆయా బ్రాంచ్‌ల కేంద్ర కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు, ప్రతినిధులు, జనరల్ కౌన్సిల్ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'ఉక్కు'ను కాపాడుకుంటాం

- సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోకనాథం
- లంకెలపాలెం చేరిన బైక్ యాత్ర



మాట్లాడుతున్న లోకనాథం

అగనంపూడి: ఆంధ్రులు హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేస్తామంటే ఊరుకునేది లేదని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.లోకనాథం అన్నారు. ఐక్య పోరాటాలతో స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుంటామన్నారు. ఉక్కు పరిరక్షణ కోసం సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రక్షణ యాత్ర లంకెలపాలెం చేరుకుంది. ఈ సందర్భంగా లంకెలపాలెం కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నారని, దీన్ని ప్రతిఘటించకపోతే ఒక్క ప్రభుత్వరంగ సంస్థ కూడా మిగలదని అన్నారు. ఉక్కు పరిరక్షణ కోసం ఈ నెల 20న ప్రారంభమైన బైక్ యాత్ర వచ్చే నెల 5న కూర్మన్నపాలెంలో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జి.సత్యనారాయణ, పి.మాణిక్యం, వెంకటరావు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ ఆధ్వర్యంలో డ్రైవింగ్ శిక్షణ



డ్రైవింగ్ శిక్షణను ప్రారంభిస్తున్న ఎన్టీపీసీ జీజీఎం సంజయ్‌కుమార్

పెదగంట్యాడ: యువతీ యువకులకు ఉపాధి శిక్షణ ఇచ్చి, వారు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు చేపట్టామని ఎన్టీపీసీ జీజీఎం సంజయ్‌కుమార్ సిన్హా అన్నారు. జీవీఎంసీ 77వ వార్డు చినపాలెంలోని యువతీ యువకులకు ఎన్టీపీసీ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ కార్యక్రమం కింద లైట్ మోటార్ వెహికల్ (ఎల్ఎంవీ) డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ బట్టు సూర్యకుమారితో కలసి బుధవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ 45 రోజుల స్వల్పకాలిక శిక్షణ కోసం 16 మంది మహిళలు, నలుగురు యువకులు మొత్తం 20 మందిని ఎంపిక చేశామన్నారు. ఈ శిక్షణ పూర్తయిన అనంతరం రెండో బ్యాచ్‌కు శిక్షణ ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ఐటీఐ స్టీల్‌సిటీ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీపీసీతో కలసి గతంలో రెండు బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ హెచ్ఆర్ హెడ్ రుమాడీ శర్మ, ప్రకాశ్, ఎన్టీపీసీ అధికారులు, ఐటీఐ ట్రైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

కౌమారదశలో ఆరోగ్య పరిరక్షణ తప్పనిసరి



వర్క్‌షాపులో పాల్గొన్న వైద్యులు

మహారాణిపేట : కౌమార దశలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు అన్నారు. బుధవారం ప్రభుత్వ వైద్య-ఆరోగ్య శాఖ, రాష్ట్రీయ కిశోర స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా వర్క్‌షాప్ నిర్వహించారు. నగరంలోని ఒక హోటల్లో జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్‌మిషన్ స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ వెంకట రవికిరణ్, ఏపీ సొసైటీ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ పి.రాజేంద్ర ప్రసాద్, డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు తదితరులు ప్రసంగించారు. కౌమార దశలో బాలికల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే స్టేట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నిర్మల గ్లోరీ, నేషనల్ కన్సల్టెంట్ డాక్టర్ మునిరాజ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.వి. సమత, పి.రవి కుమార్ పాల్గొన్నారు.